జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం, మే 20, 2024 పేజీలు : 04



## నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా

- నకిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు
- అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్ష
- నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు
- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 19: నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో మిగతా 2లో..



# నత్త నడకన.. వంతెన నిర్మాణం

**మూడుసార్లు నిర్మాణంలో కూలిన వంతెన**

**9 సంవత్సరాలుగా కొనసాగుతున్న నిర్మాణం**

**రాజన్న చెంత భక్తులు, ప్రయాణికుల ఇబ్బందులు**

వేములవాడ, మే 19 (ప్రజాజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయానికి నిత్యం వచ్చే వేలాది మంది భక్తులకు ట్రాఫిక్ జామ్ లేకుండా సాఫీగా సాగేలా అధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణం ప్రారంభించిన వంతెన పనులు 9 సంవత్సరాలుగా కొనసాగుతునే ఉన్నాయివేములవాడలో మూలవాగుపై రెండు వంతెనలు ప్రారంభించగా ఒకటి పూర్తయింది. రెండోది నిర్మాణ దశలోనే ఉందిగుత్తేదార్ల నిర్లక్ష్యం, అధికారుల అజమాయిషీ లేక నాసిరకం పనులతో నిర్మాణంలోనే మూడు సార్లు కూలిపోయింది. వేములవాడలో వంతెనలు పూర్తయితే ఆధ్మాత్మికతో పాటు ప్రత్యేకశోభ సంతరించుకుని, ట్రాఫిక్ సమస్యలు తప్పే అవకాశముంది.

**రూ.28కోట్లతో రెండు వంతెనలు**

వేములవాడ రాజన్న ఆలయానికి మహారాష్ట్ర, చత్తీస్గడ్, ఒడిస్సా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ పాటు మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు దర్శనానికి వస్తుంటారు. హైద్రాబాద్, కరీంనగర్, కామారెడ్డి రూట్ల నుంచి ఆలయానికి చేరుకునేందుకు దశాబ్దాల క్రితం నిర్మించిన ఇరుకైన పాత వంతెన మాత్రమే ఉండటంతో నిత్యం ట్రాఫిక్ జామ్లతో భక్తులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారుపర్వదినాలతో పాటు సెలవులు సోమవారాల్లో పెద్ద ఎత్తున భక్తులు వస్తుండటంతో వంతెనపై వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. 2015లో అప్పటి ప్రభుత్వం కోర్నెట్ అంచనా నిధుల ద్వారా రూ28కోట్లు మంజూరు చేసింది. 2016 జూలైలో అప్పటి ఆర్అండ్ బీ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్లు వంతెన నిర్మాణం కోసం ఎంతో ఆర్భాటం గాఆడంబరంగా మిగతా 2లో..



## కూతురి హత్యకు పాల్పడ్డ తల్లితండ్రులు రిమాండ్

**ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల, మే 19, (ప్రజా జ్యోతి): కూతురి హత్యకు పాల్పడ్డ తల్లి తండ్రులు రిమాండ్ చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో మహిళ హత్యకు సబంధిచి నిందుతుల అరెస్ట్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన చెప్యాల యెల్లవ్వ-నరసయ్యల కుమార్తె ప్రియాంక ఈ నెల 14 వ తేదీన మరణించగా, అట్టి మరణంపై గ్రామస్తులకు మిగతా 2లో..



## గల్ఫ్ మృతుడి కుటుంబానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భరోసా

**దుబాయ్ లో మృతి చెందిన భూమల్ల గణేష్ క్యాంపు సందర్శన**

**మృతదేహం స్వగ్రామానికి చేరేలా కృషి**

వేములవాడ, మే 19, (ప్రజాజ్యోతి): ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దుబాయిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దుబాయ్ లో ప్రమాదవశాత్తు మృతి చెందిన భీమారం మండలం మోత్కురావుపేట్ గ్రామానికి చెందిన భూమల్ల మిగతా 2లో..

# కూతురి హత్యకు పాల్పడ్డ తల్లితండ్రులు రిమాండ్

మొదటిపేజీ తరువాయి...
అనుమానాలు వ్యక్తం చేశారు. అట్టి సమాచారాన్ని తీసుకున్న నేరెళ్ల గ్రామపంచాయతీ సెక్రటరీ రాజు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, తంగళ్ళపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలు ప్రియాంక మరణించిన నేరెళ్ళ గ్రామం దర్గాపల్లిని పోలీస్ అధికారులు సందర్శించిన గ్రామస్తులను విచారణ చేశారు. మృతురాలి తల్లిదండ్రులు యెల్లవ్వ-నర్సయ్యలను అదుపులోకి తీసుకొని విచారించగా, వారిద్దరూ నేరాన్ని ఒప్పుకున్నట్లు ఎస్పీ తెలిపారు. మృతురాలు ప్రియాంక గత ఏడు సంవత్సరాల నుండి మానసిక వ్యాధితో బాధపడుతుండగా తల్లిదండ్రులు ప్రియాంకను ఆసుపత్రుల చుట్టూ, దేవాలయాల వద్దకు తిప్పి చాలా డబ్బులను ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. కొంతవరకు వ్యాధి నయం కావడంతో 2020 సంవత్సరంలో తన కుమార్తె ప్రియాంకను నంగునూరు మండలంలోని దర్గపల్లి చెందిన పృధ్వి అనే వ్యక్తితో వివాహం జరిపించగా, బతుకు తెరువు కోసం వారు కరీంనగర్ లోని సప్తగిరి కాలోనిలో ఉంటున్నట్లు పేర్కొన్నారు. వారికి 13 నెలల కుమారుడు ఉండగా, గత నెల రోజులుగా ప్రియాంక మునుపటిలాగే మానసిక వ్యాధితో అందరిని ఇబ్బంది పెట్టడం, చుట్టుపక్కల వారిని దూషించటం, గొడవ పెట్టుకోవడం జరుగుతూ ఉండడం, మానసిక రోగంతో చుట్టుపక్కల వారిని, భర్తని కుటుంబ సభ్యులను, 13 నెలల బాలుడిని కూడా కొట్టడం కింద పారేయడం చేయడంతో ఇట్టి విషయాన్ని ప్రియాంక భర్త వారి తల్లిదండ్రులైన నరసయ్య-ఎల్లవ్వ లకు తెలపడం జరిగిందన్నారు. వారిద్దరు కరీంనగర్ లోని తమరు కుమార్తె ఇంటి నుంచి ఆమెను తీసుకొని, మళ్లీ మానసిక వ్యాధి సోకిందని ఆసుపత్రుల్లో చూపిస్తామని, ఆమెను బుగ్గ రాజేశ్వర స్వామి టెంపుల్ వద్దకు తీసుకెళ్లి అక్కడ మూడు రోజులు ఉంచిన తర్వాత ఎంతకీ నయం కాకపోవడంతో అమ్మాయి మరింత విపరీతంగా వ్యవహరించడంతో విసిగిపోయిన తల్లిదండ్రులు తమ కుమార్తె ప్రియాంకను తీసుకొని నేరెళ్లలోని సొంత ఇంటికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. కుమార్తె ఆరోగ్యం బాగుపడకపోవడం, ఆమెని చూపించడం కొరకు వివిధ ప్రాంతాల్లో కొంతమంది దగ్గర తల్లిదండ్రులు అప్పులు చేయడంతో అప్పుల భారం, తమ కుమార్తె యొక్క వ్యవహారము తల్లిదండ్రులకు అవమానంగా, భారంగా మారడంతో మానసిక స్థితి బాగా లేని కుమార్తె యొక్క పీడ వదిలించుకోవాలని తల్లిదండ్రులు తమ కుమార్తె నిద్రిస్తుండగా వారి ఇంటిలో ఉన్న నూలు దారంతో పేనిన త్రాడు తీసుకొని దానితో ఉరివేసి చంపారని విచారణలో తేలిందన్నారు. నిందుతులు ప్రియాంకని చంపుటకు ఉపయోగించిన త్రాడును స్వాదీన పరుచుకొని, నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు మూఢనమ్మకాలు పేరుతో బాబాల ను,మంత్రగాళ్లను సంప్రదించకుండా, వైద్యులను మాత్రమే సంప్రదించలన్నారు.అవగాహన రహిత్యంతో దొంగ బాబాలని సంప్రదించి మోసపోవద్దని, ఈ అవగాహన లేకపోవడం వల్లనే పై సంఘటన జరిగిందని తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన మహిళ హత్య కేసుని స్థానికుల సమాచారం మేరకు ఛేదించడం జరిగిందని, గ్రామాల్లో ,పట్టణాల్లో అనుమానస్పదంగా ఏవరైనా కనిపించిన,అనుమానస్పదంగా ఏదైనా సంఘటనలు జరిగినా వెంటనే డయల్100 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ఈ మీడియా సమావేశంలో సిరిసిల్ల రూరల్ ఇంచార్జ్ సి.ఐ ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ సుధాకర్ పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా

మొదటిపేజీ తరువాయి...
నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోతున్నారన్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుందని,. వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోగల విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని,. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగిందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని,. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడం, మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేశామన్నారు. నకిలీ విత్తన అక్రమార్కులు అంతటివారైనా ఉపేక్షించకుండా పీడియాక్ట్ అమలు కు జాబితా కూడా సిద్ధం చేయడం జరుగుతుంది అని సీపీ తెలిపారు.

# గల్ఫ్ మృతుడి కుటుంబానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భరోసా



మొదటిపేజీ తరువాయి...
గణేష్ (25) కంపనీకి వెళ్లి క్యాంప్ బాస్ విజయ్ ని కలిసి గణేష్ అకాల మరణ కారణాలను అడిగి తెలుసుకున్నారు. సదరు మృతుడి రూమ్ కి వెళ్ళి అతని బెడ్ చూసి భావోద్వేగం చెందారు. అనంతరం క్యాంప్ బాస్ విజయ్ ని తీసుకొని సదరు పోలీస్ స్టేషన్ కి వెళ్లి రిపోర్ట్ త్వరగా ఇప్పించాలని అధికారులను కోరారు. ఈ కేసును ఫాలో అప్ చేస్తున్న జేఎడబ్ల్యూఏసీ యూఏఈ ఉపాధ్యక్షుడు కోరేపు మల్లేష్, కంపనీ హెచ్ఆర్ విజయ్ టీమ్ తో యధావిధిగా కమ్యూనికేషన్ చేసి, త్వరగా బాడీ పంపే ఏర్పాట్లు చేయాలని కోరారు. మృతదేహం స్వగ్రామానికి చేరేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గణేష్ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఎడబ్ల్యూఏసీ యూఏఈ అధ్యక్షులు రవి కటుకం, రుద్రంగి మండల అధ్యక్షుడు బొల్లి కుమార్, మోతె బాబు, నరేష్ బుక, గగన్ ఆకుల, రాజు తదితరులు ఉన్నారు

# నత్త నడకన.. వంతెన నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..
భూమిపూజ చేశారు. ఆలయాల పట్టణం కావడంతో పట్టణంలోకి రాగానే ఆధ్యాత్మికత ఉట్టి పడేలా వంతెనలను నిర్మించేందుకు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వినూత్నంగా డిజైన్ రూపొందించారు. కొత్త రకం ఇంజినీరింగ్ పనులు కావడంతో ఢిల్లీ నుంచి సాంకేతిక పరమైన అనుమతులు పొందారు. పాత వంతెనకు ఇరువైపులా 12మీటర్ల వెడల్పు, 190 మీటర్ల పొడవుతో రెండు వంతెనలను రూపొందించారు. వినూత్నంగా రూపొందించిన వంతెనను బోస్టన్ పద్ధతిలో స్వాగత తోరణాలతో నిర్మించేందుకు రూ.12కోట్లు కేటాయించారు. మిగితా డబ్బులను భూసేకరణ, సుందరీకరణ కోసం వినియోగించుకునేలా 2018లో వంతెన పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. పాత వంతెనకు ఇరువైపులా రాకపోకలు సాగించేలా రెండు వంతెనలు పాతవంతెనను నడక దారుల కోసం వినియోగించుకునేలా రూపొందించారు. ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా వంతెనలపై త్రిశులాలు, ఢమరుకాలతో డిజైన్ చేశారు. అప్పట్లో వంతెన ఊహా చిత్రాలను గత ప్రభుత్వంలోని నాయకులు చాలా వైరల్ చేశారు.

నిర్మాణంలోనే మూడుసార్లు కూలిన వంతెన

మూలవాగుపై నిర్మిస్తున్న కుడివైపు వంతెన నిర్మాణంలో మూడుసార్లు కూలిపోయింది. ఏటా వర్షాకాలంలో వంతెను కూలిపోవడం, కుంగడం వంటివి జరుగుతున్నాయి. నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పూర్తి కాకపోవడం కూడా మరో సమస్యగా మారడంతో 9 యేళ్లుగా పనులు పూర్తి కావడం లేదు. రెండవ వంతెన పనులు ప్రారంభినప్పటి నుంచి పిల్లర్ల దశలో బీమ్లు కుంగిపోవడం కూలిపోయింది. మరో రెండు సార్లు మూలవాగులో వరదతో ఇసుక కొట్టుకపోయి కుంగిపోయి సెంట్రింగ్ సమాను కొట్టుకపోయి కూలింది. వంతెన నిర్మాణంలో భూసేకరణ పూర్తి కాకపోవడంతో ఐదు పిల్లర్ల సాండ్లలో మధ్యలో రెండు మాత్రమే పూర్తి చేశారు. అధికారుల్లో ముందు చూపు లేకపోవడంతో భారీ వర్షాలు కురుసే సమయాల్లోనే పనులు సాగించడంపై కూడా విమర్శలు వస్తున్నాయి. వానా కాలం రాగానే గుత్తేదారు పనులు చేసినట్లు కనిపించడం, ప్రవాహం రాగానే కూలిపోవడం సాధారణంగా మారింది. మూలవాగు వంతెన నిర్మాణాలపై గుత్తేదారులు అలసత్వంగా వ్యవహరించడంతో పనులు ఆలస్యమవుతున్నాయి. గుత్తేధారు సమయానికి పనిపూర్తి చేయడం లేదంటూ ఆర్అం డ్ఃబ అధికారులు ఆయనను పనులనుంచి తొలగించగా, సదరు గుత్తేదారు కోర్టును ఆశ్రయించి భూసేకరణ చేయకపోవడంతోనే పనులు ఆలస్యమవుతున్నాయంటూ పనులు దక్కించుకున్నా పనులు ముందుకు సాగడం లేదు. తాజాగా మరోసారి గుత్తేదారుకు అధికారులు నోటీస్లలు పంపించారు. గత నాలుగు సంవత్సరాల క్రితం 90శాతం పూర్తైనా ఎడుమవైపు వంతె నపై మహా శివరాత్రి జాతర సందర్భంగా ప్రయాణానికి అనుమతిస్తున్నారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వంతెన నిర్మాణ గుత్తేధారు ప్రభుత్వం డబ్బులు చెల్లించడం లేదంటూ, నిర్మాణానికి ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం అప్పట్లో సంచలనం రేపింది.

**వంతెన పనులు పూర్తి చేయాలి :**
**గుండం బాలు, వేములవాడ**



వేములవాడకు నిత్యం వేలాది మంది భక్తులు తమ వాహనాల్లో ఆలయానికి దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. ఒకే వంతెన ఉండటంతో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుంది. భక్తులతో పాటు, ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సివస్తుంది. ప్రభుత్వం స్పందించి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి





# జన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, మే 19, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు వేకువజామునే ఆలయానికి చేరుకొని, రాజన్నకు ఎంతో ప్రీతిదాయకమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. అనంతరం క్యూలైన్లలో వేచివుండి స్వామివారిని దర్శించుకున్నారు. తమ మొక్కుబడుల కింద స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. తమ గండాలు తొలగిపోవాలని గండా ధీపంలో నూనె పోసి స్వామి వారిని వేడుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు.

## నిర్విఘ్నంగా మై వేములవాడ ట్రస్ట్ సేవలు అన్నార్తులు, పేదలకు అన్నదానం

వేములవాడ, మే 19, (ప్రజాజ్యోతి): మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. ఆదివారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు ట్రస్ట్ సభ్యులు అన్నదానం చేశారు. అన్నదాతలుగా నేరెళ్ళ ప్రసన్న సందీప్ (పండు) దంపతులు, చిలుక కావ్య దేవదాస్ దంపతులు, శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతుల సహకారంతో అన్నదాన సేవలు నిర్వహించడం జరిగిందని ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పసూల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం సింగిల్ విండో పరిధిలో ధాన్యం కొనుగోళ్లు : సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు

వేములవాడ, మే 19, (ప్రజాజ్యోతి): వేములవాడ మండలం రుద్రవరం సింగిల్ విండో పరిధిలో రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు తెలిపారు. ఈ సందర్భంగా రుద్రవరం సింగిల్ విండో డైరెక్టర్లకి, ప్రజా ప్రతినిధులకి, ప్రభుత్వ అధికారులకు, ధాన్యం మిల్లు యజమాలకి, లారీ యజమానులకి, రవాణా చేయడానికి సహకరించిన హమాలిలకి రేగులపాటి కృష్ణదేవరావు కృతజ్ఞాతలు తెలిపారు.



## అన్నమయ్య సంగీత నృత్య ఉత్సవాలలో హంసిని ప్రతిభ

కొడిమ్యాల,మే 19,(ప్రజాజ్యోతి):తాళ్లపాక అన్నమాచార్య 116వ జయంతిని పురస్కరించుకొని తిరుపతి లోని మహతి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన అన్నమయ్య సంగీత నృత్యోత్సవాలలో కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొట్టాల హంసిని రెడ్డి ప్రతిభను కనబరిచింది.చేతిలో దీపాలతో రింగును బ్యాలెన్స్ చేస్తూ...బిందెపై హంసిని చేసిన నృత్యం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది.హంసిని నాట్య ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు ప్రత్యేక మెమొంటో అందించి అభినందించారు.గతంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పురస్కారాలలో హంసిని జగిత్యాల జిల్లా బెస్ట్ డాన్సర్ గా అవార్డును పొందింది. కార్యక్రమంలో అన్నమయ్య వంశీయులు తాళ్లపాక హరినారాయణచార్యులు, తిరుపతి డిప్యూటీ మేయర్, టీటీడీ బోర్డు సభ్యులు, పుర ప్రముఖులు, నృత్య ఆచార్యులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఫైనాన్షియల్ లిటరసీ ప్రతినిధి సంధ్య**



గోదావరిఖని, మే 19 (ప్రజా జ్యోతి) మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ ప్రతినిధి సంధ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం గౌతమి నగర్ గౌతమి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ లో మహిళలకు ఆర్థిక అక్షరాస్యత,సాధికారత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ మహిళ సాధికారత సాధించడం ప్రతి ఒక్కరి భాధ్యత అని,అందుకు ప్రతి ఒక్క మహిళ తమ వంతు కృషి చేయాలని కోరారు.మహిళా చట్టాలు, మహిళల పై జరుగుతున్న అన్యాయాలు,బాలికల చదువు,మహిళా సాధికారిత పెంపొందించే అంశంపై ఆమె వివరించారు.ఆర్థిక అక్షరాస్యతోనే చైతన్యం కలుగుతుందని,వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, బడ్జెట్,పెట్టుబడి వంటి ఆర్థిక నైపుణ్యాలను అర్థం చేసుకొని సమర్థవంతంగా ఉపయోగించుకోవలని సూచించారు. ఆర్థిక ద్రవ్యోల్బణంపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల పై అవగాహన కల్పిస్తూ వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ రకాల లోన్స్,అగ్రికల్చర్ లోన్స్ పై వివరించారు. బాలికల చదువు,దాని ప్రాముఖ్యత ను వివరించారు. సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ,సీనియర్ సిటిజన్స్ పై తెలిపారు. ఉమెన్ డెవలప్మెంట్ స్కిల్స్ వ్యవస్థాకులు సోమారపు లావణ్య శిక్షణ మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి. శిరీష ట్రైనర్, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ని తక్షణమే నిలిపివేయాలి

**ఆదివాసుల పై బిజెపి దాడులు ఆపాలి**
**న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కృష్ణ**



గోదావరిఖని, మే 19 (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం ఆదివాసులపై జరుపుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ (ఎంఎల్)డెమోక్రసీ జిల్లా నాయకులు కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్,బిజెపి ఫాసిస్టు ప్రభుత్వం గత ఐదు నెలలుగా ఆపరేషన్ కగారు పేరుతో చతిస్గడ్ అడవి ప్రాంతాల్లో 120 మందికి పైగా గిరిజనులను బూటకపు ఎన్కౌంటర్ లో హత్య చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. గిరిజన మహిళలు పసి పిల్లలను క్రూరంగా కాల్చి చంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.మోడీ, షా ప్రభుత్వం 2024 చివరి వరకు దేశంలో మావోయిస్టు పార్టీని, విప్లవ సంస్థలు లేకుండా చేస్తామని ప్రకటించిందన్నారు. గత 58 సంవత్సరాలుగా దేశంలో పాలకవర్గాలు విప్లవ సంస్థల పార్టీలను లేకుండా చేసేందుకు బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో వేలాదిమందిని హత్య చేసిందన్నారు. విప్లవ సంస్థలను నిషేధించింది అర్బన్ నక్సలైట్ల పేరుతో ఎన్ ఎ ఐ,యూ ఏ పి ఏ కేసులను పెట్టి జైలుకు పంపిందని మండిపడ్డారు.పాలకవర్గాలు విప్లవ సంస్థల కార్యక్రమాలను శాంతిభద్రతల సమస్యగా చూడడం సరైనది కాదని,విప్లవ సంస్థల భావాలు, లక్ష్యం ప్రజల ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలపై పోరాడుతుందన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు దోపిడీ, పీడనలు ఉన్నంతకాలం విప్లవ సంస్థలు,విప్లవ ఉద్యమాలు ఉంటాయని స్పష్టం చేశారు.ఎవరు అంతం చేయలేరని ధీమా వ్యక్తం చేశారు.16 రాష్ట్రాలలో విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు బిజెపి ప్రభుత్వం గిరిజనులపై యుద్ధం ప్రకటించిందని విమర్శించారు. గిరిజనులను అడవి నుండి వెళ్లగొట్టి ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యం గా పనిచేస్తుందన్నారు. ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించలేని బిజెపి ప్రభుత్వం సమ సమాజ స్థాపన లక్ష్యంగా పనిచేస్తున్న మావోయిస్టు పార్టీ విప్లవ సంస్థలపై నిషేధం, నిర్బంధం,బూటకపు ఎన్కౌంటర్లతో హత్యలు చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఈ నరేష్ , ఏ వెంకన్న, బి అశోక్, చిలుక శంకర్, కాదాసి లింగమూర్తి, ఎం దుర్గయ్య, కొండ్రం మొగిలి, బి బుచ్చయ్య, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎడ్ల రవికుమార్,కే ఎల్లయ్య ,డి రాజేశం, ఎన్ రాజేందర్, ఎస్ రమేష్, కాంపెల్లి మల్లేశం పాల్గొన్నారు.

# గుర్తుకొస్తున్నాయి









ఇల్లంతకుంట మే 19 (ప్రజా జ్యోతి) వారంతా బాల్య మిత్రులు ఒకే చోట చదువుకున్నారు పదో తరగతి పూర్తయ్యాక ఎవరి దారిలో వారు వెళ్లారు కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడగా మరి కొందరు వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 17 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006- 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో నిర్వహించారు. బాల్య మిత్రులందరికీ ఒకచోట చేరడంతో అందరూ చిన్నపిల్లల్లా మారి సందడి చేశారు. బడిలో చేసిన అల్లరి, ఇతర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకొని ఆ అపూర్వ క్షణాలను మొబైల్ ఫోన్లలో బంధించుకున్నారు.విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులను ఒకే చోటికి చేర్చిన మిత్రులు దాసరి శివరాం, పిట్టల యాదగిరి, అనిల్ ,శ్రీనివాస్ లు కృషి చేశారు. ఎలాగైనా కలవాలని. దాసరి శివరాం పూర్వ విద్యార్థి చాలా రోజుల నుండి మా బ్యాచ్ కి సమ్మేళనం నిర్వహించాలని అనుకున్నాం. అందరి సహకారం వల్ల ఇది సాధ్యమైంది. అప్పటి రోజులు గుర్తుకొచ్చాయి పిట్టల యాదగిరి పూర్వ విద్యార్థి. మళ్లీ ఒక్కసారి పాఠశాల రోజులు గుర్తుకు వచ్చాయి. కలిసి చదివిన స్నేహితులు మళ్లీ ఇన్నాళ్లకు కలవడం చాలా సంతోషంగా ఉంది.



## డిసిసి మైనారిటీ సెల్ కార్యదర్శిగా మహమ్మద్ రఫీ నియామకం

మల్లాపూర్ మే19,ప్రజాజ్యోతి: జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కార్యదర్శిగా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలకేంద్రం కు చెందిన మహమ్మద్ రఫీని జిల్లా అధ్యక్షుడు సిరాజుద్దీన్ మన్సూర్ నియమించారు.ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నియామక పత్రాన్ని కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో జరిగిన ఒక కార్యక్రమంలో అందజేశారు.తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు మహమ్మద్ రఫీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గోదావ రిఖ ని, మే 19 (ప్రజా జ్యోతి) మూడు దశాబ్దాల క్రితం వారు ఒకే పాఠశాలలో విద్యార్థులు నేర్చుకున్నారు. పదేళ్లపాటు కలిసి ఆడుకున్నారు. తర్వాత ఉన్నత చదువులు చదువుకున్నారు. వివాహం చేసుకొని జీవితంలో స్థిరపడ్డారు గోదావరిఖని అనిత ఉన్నత పాఠశాల 1994-95 పదవ తరగతి విద్యార్థులు. ఆదివారం స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో అనిత ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. సుమారు 100 మంది పైగా విద్యార్థులు హాజరై ఒకరినొకరు కష్టసుఖాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆడి పాడి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమానులు వెంకటరెడ్డి అధ్యాపకులు దేవానంద్, అశోక్,హరినాథ్ శర్మ, రాధాకృష్ణ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బిజెపి నాయకులు



రుద్రంగి మే 19 ప్రజా జ్యోతి: రుద్రంగి మండల కేంద్రంలోని వడ్ల కళ్ళలను బీజేపీ రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు ఆదివారం పరిశీలించాను.. వారు మాట్లాడుతూ దాదాపు రెండు నెలల నుంచి రైతులు ఇక్కడ ధాన్యాన్ని నిలువ చేసింద్రు, కొనుగోలు చేయకపోవడం వల్ల ధాన్యాలు తడిచి మొలకలు వచ్చినాయినీ,తక్షణమే తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు..ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేయబొతున్నాం.. కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా అని చెప్పి రైతులను బార్బత్ చేస్తుందని,ఇది ప్రకృతి వైపరీత్యం కాదు,ఇది ప్రభుత్వ వైఫల్యం అని మేం ఖండిస్తున్నాం అన్నారు..రైతు ఎంతో కష్టపడి ఆరు గళం శ్రమించి వాతావరణం అనుకూలించి చివరకు పంట చేతికి వస్తే నిలువ చేసిన ధాన్యం సరైన సమయంలో కొనుగోలు చేయకపోతే అకాల వర్షాల వల్ల నష్టపోతే రైతులు ఎక్కడ పోవాలి అని,రైతులను ఆదుకోవాలి,తక్షణమే పెట్టుబడి సహాయం పదిహేను వేలు,రైతు కూలీలకు పన్నెండు వేలు, ఎకరానికి ఐదు వందలు బోనస్, రెండు లక్షల ఋణమాపి చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యడాపు వెంకటేష్,మండల అధ్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి,సీనియర్ నాయకులు పడాల గణేష్,అల్లూరి రవీందర్ రెడ్డి,పండుగు గంగాధర్, నెపూరి కిషన్,మోతే నితిన్,కంటే నవీన్,మర్రిపెల్లి దశరథం,ధర్నా దేవయ్య, నంద్యాడపు తిరుపతి,బాల కిషన్ రావు,రాచకొండ గంగా నర్సయ్య,మర్రిపెల్లి లక్ష్మి రాజం, పడల పవన్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ సుందరయ్య వ్యక్తి కాదు ప్రపంచ దేశాలు గర్వించిన శక్తి

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముత్యంరావు**

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 19 సిపిఐఎం వ్యవస్థాపక సభ్యుడైన పుచ్చలపల్లి సుందరయ్య వ్యక్తి కాదు ప్రపంచ దేశాలు గర్వించిన శక్తి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎడెల్లి ముత్యంరావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆయన 39వ వర్ధంతిని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కమ్యూనిస్టుగా దేశ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు జెండాను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద రాజేందర్ ఎగరవేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు అంబాల లక్ష్మణ్ నాయకులు అంజయ్య తొండ్ల మధునయ్య లక్షి రాజనర్సు అంబటి రామస్వామి చెప్పేయాల మహేష్ లత సదయ్య రవికుమార్ బొల్లి రాజయ్య సదయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఆశీస్సులు పొందిన బొడ్డుపల్లి సాయి



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 19 ;కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ గా విధులు నిర్వహిస్తున్న బొడ్డుపల్లి సాయిజన్మదినం సందర్భంగాఎమ్మెల్యే స్వగృహం శివ పల్లి లో ఆదివారం రోజునకలిసి ఆశీర్వాదం పొందారుఎమ్మెల్యే బర్త్ డే తినిపించి ్కేక్ తిని తినిపించి శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోచల సదానందం తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ రాజన్న కోడెలకు 4 ట్రాక్టర్ ల పశుగ్రాసం వితరణ



ముస్తాబాద్ మే 19(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన రేపాక బాల్ నర్స్,బొబ్బిలి హనుమంత్,అక్కరాజు పర్షరాములు మరియు చెక్కపెల్లి నాగరాజు లు వేములవాడ దేవస్థానం కోడెలకు 4 ట్రాక్టర్ ల పశు గ్రాసంను తమ సొంత ట్రాక్టర్ లలో ఆదివారం రోజున తీసుకువెళ్ళి దేవస్థానం ఈఓ కు అందించడం జరిగింది.తాము గత 5 సంవత్సరాల నుండి ఇలనే అందిచడం జరుగుతుందని,ఇకముందు కూడ ఇలానే అందిస్తామని పత్రిక ముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోతుగల్ మాజి సర్పంచ్ తన్నీరు గౌతం రావు స్థానిక ఘడిల మైసమ్మ గుడిలో పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి ట్రాక్టర్లను ప్రారంభించడం జరిగింది. మామిండ్ల నరేష్, కంచం మల్లయ్య,కంచం నర్సయ్య,తలారి అశోక్, కెంగర్ల శ్రీకాంత్,ఈర్ల నరేష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఆటలు నేర్చుకుందాం రండి



**వేసవి శిక్షణతో యువత నైపుణ్యతకు మెరుగు**

ఇల్లంతకుంట మే 19 ( ప్రజా జ్యోతి)వేసవి క్రీడా శిక్షణ శిబిరంతో మండల కేంద్రంలో లోని క్రీడా మైదానం పిల్లతో కళకళలాడుతున్నాయి. ఉదయం సాయంత్రం పిల్లలు ఆటల్లో మునిగితేలుతున్నారు. ఇన్నాళ్లు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు ఇప్పుడు ఆటలతో ఉత్సాహంగా గడుపుతున్నారు. సెలవులను సద్వినియోగం చేసుకుంటూ ఆసక్తి ఉన్న ఆటలపై పట్టు పెంచుకుంటున్నారు. పీఈటీల , సీనియర్ క్రీడాకారుల పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన, క్రీడా శాఖ, ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే క్రీడా సామాగ్రి కొనుగోలు చేసి పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది చిన్నారుల్లో ప్రతిభ ఉన్న సరియైన ప్రోత్సాహం లేక ఆటల్లో రాణించలేకపోతున్నారు. వేసవి సెలవులను వృధా చేయకుండా నచ్చిన క్రీడపై మరింత పట్టు పెంచుకునేందుకు విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఆటల్లో ఆసక్తి ఉన్న పిల్లలకు ఉచిత వేసవి శిబిరాలు ఎంతగానో దోహదపడుతున్నాయి. పిల్లలకు ఆసక్తి ఉన్న ఆటల్లో శిక్షకులు, సీనియర్ క్రీడాకారులు మెలకువలు నేర్పుతున్నారు. జూన్ 4 వరకు ఉచిత క్రీడా శిబిరాలు కొనసాగుతుంది . ఉదయం 6 గంటల నుండి 8:30 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి 7 గంటల వరకు పిల్లలు సాధన చేస్తున్నారు. ఈ శిబిరంలో దాదాపు 80 మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడా శిబిరంలో కబడ్డీ, క్రికెట్, వాలీబాల వంటి వాటిలో శిక్షణ ఇస్తున్నారు. ఈ క్రీడా శిబిరాలు పిల్లల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. క్రీడా శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ ఉచిత వేసవి క్రీడా శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు డ్రెస్ కోడ్, శిక్షణ ప్రశంసా పత్రం అందజేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో పిఈటిలు, సీనియర్ క్రీడాకారులు మండల యువజన నాయకుడు, క్రీడాకారుడు ఏం రాజు, సానబాబు, మామిడి శ్రీనివాస్, నరేష్, శివరాం, కేసరి బాబు, గొర్రె విక్కి, పైసా మోజెస్, అరవింద్, నిఖిల్ ,సన్నీ ,రాజు వంటి వారు పిల్లలకు శిక్షణ, హోటల్లో మెలకువలు నేర్పిస్తున్నారు.



**ప్రతిభావంతులుగా తయారు చేస్తాం**

**యం రాజు యువజన సంఘాల నాయకుడు.**

విద్యార్థులకు వేసవి సెలవులు రావడంతో. పిల్లలు తమ సమయాన్ని కంప్యూటర్ లేదా టెలివిజన్ స్క్రీన్‌కు అతుక్కుపోయేలా ప్రోత్సహించే బదులు, అదే సమయంలో సరదాగా ఫిట్‌నెస్‌ని ప్రోత్సహించే మా ఉత్తేజకరమైన ఉచిత వేసవి క్రీడా శిబిరాన్ని ఎంచుకోండి. మా సమ్మర్ కోచింగ్ ప్రోగ్రామ్ ప్రతి పిల్లల నైపుణ్యం , ఆసక్తి స్థాయికి సరిపోయేలా అంకితమైన కోచ్‌లతో అన్ని వయసుల పిల్లలకు శిక్షణ ఇస్తాం. మీ పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి కనబరిచేలా చేసి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతాం అంటున్నారు యువజన సంఘాల నాయకుడు యం రాజు అంటున్నారు.



**రోజు తప్పకుండా వెళుతున్న.**

**రామ్ చరణ్, క్రీడాకారుడు**

ప్రతిరోజు క్రికెట్ క్రీడపై పట్టు పెంచుకోవడానికి క్రీడ మైదానానికి వెళుతున్నాను. ఆటలో నైపుణ్యం సాధించేలా శిక్షణ ఇస్తున్నారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా ఆటలాడడం ఎంతో సంతోషంగా ఉంది.



దోస్తులతో కలిసి ఆటలాడడం ఇష్టం. జి .రాము, క్రీడాకారుడు. నాకు వాలీబాల్ అంటే చాలా ఇష్టం సెలవుల్లో ఖాళీ సమయం వృధా కాకుండా శిక్షణకు వెళ్తున్నాను స్నేహితులతో కలిసి ఆడుకోవడం చాలా సంతోషంగా ఉంది.

# ప్రకృతి వైపరీత్యం కాదు ప్రభుత్వ వైఫల్యమే

**కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపాటు**

**బిజేపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్**



కథలాపూర్, మే 19(ప్రజాజ్యోతి): ప్రకృతి ప్రకోపించడం వల్ల రైతుల ఇబ్బందులు పడుతున్నారని అందరూ అనుకుంటున్నారు. కానీ ఇది అవాస్తవమని సకాలంలో ధాన్యం కొనుగోలు చేపట్టకపోవడం పూర్తిగా ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నారని వేములవాడ నియోజకవర్గ బిజేపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండిన ధాన్యాన్నే సకాలంలో కొనుగోలు చేయలేని ప్రభుత్వం ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని కొంటామని మొక్కుబడి హామీలిస్తున్నదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయకపోతే రోడ్డెక్కి ధర్నా చేస్తానని హెచ్చరించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసిపోయిందని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బాధ్యత ప్రభుత్వానిదే అని అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఇప్పుడు ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. రైతు భరోసా, రుణమాఫీ వంటివి వెంటనే అమలు చేయాలని కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మరణించిన యాటకర్ల అమృత కుటుంబాన్ని పరామర్శించారు. పోసానిపేట గ్రామంలో నాయకులతో కలిసి ముచ్చటించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి మండలాద్యక్షుడు కంటే సత్యనారాయణ, సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాస్ రావు, మేడిపెల్లి బిజేపి మండలాధ్యక్షుడు ముంజ శ్రీనివాస్ గౌడ్, నాయకులు గాంధారి శ్రీనివాస్, మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్, కోడిపెల్లి అనీల్ రెడ్డి, ధర్మపురి జలంధర్, పాలేపు నరేష్, బంద రాజం, కల్లూరి నడిపి మల్లేశం, గొల్లపల్లి మల్లయ్య, పడకంటి శ్రీధర్, యాటకర్ల అశోక్, ప్రవీణ్ గౌడ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## నామాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

ముస్తాబాద్ మే 19(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21న నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవం (సిద్ధయోగం) సందర్భంగా ఆదివారం సాయంత్రం పోచమ్మ బోనాలు తీయడం జరిగింది.ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే రేణుక ఎల్లమ్మ జమదగ్నిలా కళ్యాణోత్సవంలో భాగంగా మొదటిరోజు పోచమ్మ బోనాలు తీసి,మరుసటి రోజు కల్యాణోత్సవం,గావు పట్టుట కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఈ సందర్భంగా మూడు రోజులపాటు కన్నుల పండుగ నిర్వహించే ఇట్టి కార్యక్రమానికి గౌడ కుల బాంధవులు మరియు గ్రామ ప్రజలు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో నామాపూర్ గౌడ కుల సంఘ నాయకులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వేములవాడలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలి

**డీసీసీ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ వినతి**

వేములవాడ, మే 19, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కొలువై ఉన్న వేములవాడ పట్టణంలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేసి, కరీంనగర్–తిరుపతి ప్రతిరోజు రైలు సర్వీస్ నడపాలని డీసీసీ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ రైల్వే అధికారులను కోరారు. ఈ మేరకు ఆదివారం వేములవాడ పర్యటనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్(కమర్షియల్) బస్వరాజు కు వినతిపత్రం అందజేశారు. నిత్యం లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, వీరితో పాటు వేములవాడ పరిసర ప్రాంతాల నుండి నిత్యం వేలాది మంది భక్తులు వారణాసి, తిరుపతి, షిర్డీ వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్తారని, వీరికి తోడు వేలాది సంఖ్యలో ప్రయాణికులు నిత్యం ముంబయి, భీవండీ, సూరత్, ఢిల్లీ వంటి మహా నగరాలకు ప్రయాణాలు చేస్తుంటారని తెలిపారు. ఈ క్రమంలో ప్రయాణికుల సౌకర్యార్థం కరీంనగర్ లో ఉన్న మాదిరిగానే వేములవాడలోనూ రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులను కోరారు. వేములవాడ నుండి సుదూర ప్రాంతాలకు వెళ్లే భక్తులు, రైల్వే ప్రయాణికులు రిజర్వేషన్ సదుపాయం అందుబాటులో లేక సమయానికి టిక్కెట్లు దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నారని, అదే వేములవాడలో రిజర్వేషన్ సదుపాయం కల్పిస్తే ఇక్కడి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని లేఖలో పేర్కొన్నారు. అట్లాగే కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుండి నిత్యం వేలాది సంఖ్యలో వెంకన్న భక్తులు తిరుమల తిరుపతికి వెళ్తుంటారని, ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి వారానికి రెండుసార్లు మాత్రమే రైల్ సర్వీస్ అందుబాటులో ఉంటుందని, దీంతో బెర్త్ లు దొరక్క భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజూ తిరుపతికి రైల్ సర్వీస్ నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా తన అభ్యర్థనపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని, పై రెండు విషయాలను పరిశీలించి ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు స్వామి యాదవ్ తెలిపారు.